# విజ్ఞానశాస్త్ర చరిత్ర - అభివృద్ధి

## ఓరియెంటల్, పాశ్చాత్య శాస్త్రాల అధ్యయనం, శాస్త్రవేత్తల సేవలు, ఆర్యభట్ట, భాస్కరాచార్య, ఆరిస్టాటిల్, కోపర్నికస్, న్యూటన్, ఐన్‌స్టీన్, సీవీరామన్, సైన్స్ అభివృద్ధిలో వివిధ సంస్థల పాత్ర

1. మానవ నాగరికత ప్రారంభానికి ముందుగానే మొట్టమొదట వారి ఉనికిని కాపాడుకోవడం, జీవించడం కోసం చేతి పనులకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలను కనుగొన్నది?

జ. హోమోసెపియన్‌లు

2. ప్రాచీన శిలాయుగానికి చెందిన పురాతన మానవుడు?

జ. నియాండర్తల్ మానవుడు

3. వ్యక్తి జన్మించినప్పుడు అతని లక్షణాలు ఆ సమయంలో సూర్యుడు ఉన్న నక్షత్ర సమూహంపై ఆధారపడతాయని నమ్మినవారు?

జ. బాబిలోనియన్‌లు

4. భూమిపై భౌగోళికంగా ఏ ప్రాంతాల్లో మానవ నాగరికత అభివృద్ధి చెందింది?

జ. మెసటోమియా, ఈజిప్ట్

5. జ్యోతిష్యం(ఆస్ట్రాలజీ) అనే సిద్ధాంతంను అభివృద్ధి పరిచినవారు?

జ. బాబిలోనియన్‌లు

6. గణితాన్ని, గుణకార పట్టికల్ని, వర్గ, ఘన పట్టికలను అభివృద్ధి చేసినవారు?

జ. బాబిలోనియన్‌లు

7. పొడవు, ద్రవ్యరాశి, కాలాన్ని కొలవడానికి ప్రమాణాలను ఏర్పరిచినవారు?

జ. బాబిలోనియన్‌లు

8. ఎవరి నాగరికతలో భౌగోళిక శాస్త్రం అభివృద్ధి జరిగింది?

జ. మెసపటోమియా, బాబిలోనియన్‌ల నాగరికతలో

9. ఖగోళ శాస్త్రంలో అనాసక్తిని చూపినవారు?

జ. ఈజిప్ట్

10. 365 రోజులకు కేలండర్‌ను తయారు చేసినవారు?

జ. ఈజిప్షియన్‌లు

11. సౌరగడియారం, నీటి గడియారం తయారు చేసిన ఘనత ఎవరికి దక్కింది?

జ. ఈజిప్ట్‌లు

12. విజ్ఞానశాస్త్రాలు మానవ అభివృద్ధిలో సాధించిన అత్యుత్తమ స్వర్ణయుగంగా ఎవరి నాగరికతను చెప్పొచ్చు?

జ. గ్రీకుల నాగరికత(క్రీ.పూ. 1500 సంవత్సరం)

13. ఎవరి కాలంలో సైద్ధాంతిక విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందింది?

జ. గ్రీకుల కాలంలో

14. గ్రీకులు పరిశీలన, తార్కిక వాదాలకు ప్రాముఖ్యతనిచ్చి వేటికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చారు?

జ. ప్రయోగాలకు

15. క్రీ.పూ. 300 నుంచి క్రీ.శ. 400 సంవత్సరాల మధ్యకాలంలో ప్రపంచ విజ్ఞాన శాస్త్ర కేంద్రంగా వెలసిన నగరం?

జ. అలెగ్జాండ్రియా పట్టణం(ఈజిప్ట్)

16. రసాయన శాస్త్రానికి పూర్వవర్తిగా ఉన్నది?

జ. ఆల్కేమీ

17. టాలెమీ ప్రతిపాదించిన భూకేంద్రక సిద్ధాంతం ఎవరి ఆలోచన ఆధారంగా ప్రతిపాదించారు?

జ. అరిస్టాటిల్

18. శాస్త్ర అభివృద్ధిలో చీకటి యుగమని ఏ కాలాన్ని పిలుస్తారు?

జ. క్రీ.పూ. 4వ శతాబ్దం నుంచి క్రీ.శ. 13వ శతాబ్దం వరకు

19. క్రైస్తవ సంఘంవారు విశ్వవిద్యాలయాలను ఎక్కడ ప్రారంభించారు?

జ. యూరప్‌లో

20. నవీన విజ్ఞాన శాస్త్రానికి ఆద్యునిగా ఎవరిని పేర్కొంటారు?

జ. గెలీలియో గెలీలీ

21. నవీన విజ్ఞానశాస్త్రానికి పితామహునిగా పేర్కొన్న గెలీలియో గెలీలీ ఏ దేశానికి చెందిన వాడు?

జ. ఇటలీ

SAKSHI

22. సూర్యకేంద్రక సిద్ధాంతంను ప్రయోగాత్మకంగా పరీక్షించి సరిచూసినవారు?
జ. గెలీలియో గెలీలీ

23. విశ్లేషణాత్మక త్రాసును అభివృద్ధి పరిచినవారు?
జ. లెవోయిజర్

24. మూలకాలన్నింటిని సమూహాలుగా వర్గీకరించి ప్రస్తుత మూలకాల ఆవర్తన పట్టికను అభివృద్ధి పరిచింది?
జ. మేయర్ మెండలీఫ్

25. ప్రయోగాత్మక విజ్ఞానశాస్త్రంపై ఆసక్తిని పెంపొందించిన మొట్టమొదటి వ్యక్తి?
జ. రోజర్‌బేకన్

26. అరిస్టాటిల్ భౌతికశాస్త్రంపై ఉపన్యాసాలు ఇస్తూ ప్రయోగాత్మక పరిశీలనల ప్రాముఖ్యాన్ని వివరించినవారు?
జ. రోజర్‌బేకన్

27. 'ది రివల్యూషన్ బస్ ఆర్బియమ్ కొలెస్టియం'ను ప్రచురించినవారు?
జ. నికోలస్ కోపర్నికస్

28. మానవ శరీరభాగాలను, ఇతర యంత్రభాగాలను కచ్చితమైన పటాల్లో ఎవరు చిత్రించడం వల్ల విజ్ఞాన శాస్త్రం స్పష్టతను, నిజతత్వాన్ని అభివృద్ధి చేసుకుంది?
జ. లియోనార్డో డావెన్సీ(ఇటలీ)

29. ఇంగ్లండ్ దేశంలో శాస్త్రవిద్యను ప్రోత్సహించడానికి కృషిచేసిన వారు?
జ. విలియం గిల్బర్ట్

30. విజ్ఞాన శాస్త్రంలో ప్రయోగాత్మక పద్ధతిని, అన్వేషణ అంశాలకు విశేషమైన ప్రాచుర్యం కల్పించింది?
జ. ఫ్రాన్సిస్ బేకన్

31. ఫ్రాన్సిస్ బేకన్ ఏ సంవత్సరంలో ప్రసిద్ధ నోవమ్ ఆర్గనమ్‌లో శాస్త్రబోధన ప్రాముఖ్యాన్ని శాస్త్రీయ పద్ధతిని వివరించాడు?
జ. 1620 సంవత్సరం

32. పిన్సిపియా మేథమెటికాను ప్రచురించింది?
జ. న్యూటన్(1687 సంవత్సరం)

33. విజ్ఞాన శాస్త్రాన్ని పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ప్రాచుర్యం చేయడానికి విశేష కృషి చేసిన సంస్థలు?

జ. Academic der science(1793), రాయల్ సొసైటీ(1760), రాయల్ ఇన్స్టిట్యూట్(1799)

34. రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్రేట్ బిటన్ను ఏ సంవత్సరంలో ఇంగ్లండ్‌లో ప్రారంభించారు?

జ. 1799 సంవత్సరంలో

35. విజ్ఞానశాస్త్రంను ఓ బోధనాంశంగా ప్రాచుర్యం చేయడానికి 1853లో ప్రారంభించిన సంస్థ?

జ. డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ ఆర్ట్స్(ఇంగ్లండ్‌లో)

36. విజ్ఞాన శాస్త్ర క్రమశిక్షణ విలువలను భౌతిక, నైతిక అభివృద్ధికి విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యాన్ని వివరించింది?

జ. టీహెచ్ హక్స్లీ

37. సాధారణ విద్యతోపాటు భౌతికశాస్త్రాన్ని బోధించాలని దీని ప్రాముఖ్యాన్ని ప్రాచుర్యం చేయాలని ఎవరు ప్రయత్నించారు?

జ. జాన్ టండల్

38. ప్రయోగాత్మక భౌతికశాస్త్రంపై ఉపన్యాసాలు చేసింది?

జ. జాన్ అండర్సన్

39. ప్రయోగాత్మక రసాయన శాస్త్ర పాఠాలు ఎక్కడ బోధించారు?

జ. 1847 సంవత్సరంలో థామస్ హాల్‌సిటి ఆఫ్ లండన్‌లో

40. విజ్ఞాన శాస్త్రబోధన గురించిన అనేక విషయాలు వేటినుంచి తెలుసుకోవచ్చు?

జ. రాయల్ కమిషన్స్ ఆన్ ఎడ్యుకేషన్ ద్వారా

41. ఇంగ్లండ్‌లో బాలురకు ఓ ఐశ్చిక అంశంగా నేచురల్‌సైన్స్‌ను బోధించినవారు?

జ. రగ్బీ

42. ఇంగ్లండ్‌లో వృక్ష, రసాయన శాస్త్రాలను ప్రవేశపెట్టిన సంవత్సరం?

జ. 1859 సంవత్సరం

43. విజ్ఞాన శాస్త్ర బోధనలో అన్వేషణా పద్ధతిని అభివృద్ధి పరిచింది?

జ. హెచ్‌ఈ ఆర్మ్‌స్ట్రాంగ్

44. పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర బోధనను బహుళ ప్రచారంలోకి తేవడంలో ఎవరి కృషి ఉంది?

జ. హెచ్‌ఈ ఆర్మ్‌స్ట్రాంగ్

45. భారతీయ ఖగోళ శాస్త్రానికి పునాది వేసిన పుస్తకం?

జ. ఆర్యభట్టీయం

46. ఆర్యబట్ట π కి ఇచ్చిన విలువ?

జ. 3.1416

47. సూర్యచంద్ర కాలెండర్‌ను రూపొందించిన దేశస్థులు?

జ. భారతీయులు

48. 1724లో జంతర్‌మంతర్ అనే ఖగోళ పరిశీలన కేంద్రంను ఎవరి కాలంలో నిర్మించారు?

జ. జైసింగ్ రాజు

49. జంతర్‌మంతర్ అనే ఖగోళ పరిశీలన కేంద్ర నిర్మాణంలో ఎవరి సహకారం ఉంది?

జ. విద్యాధర భట్టాచార్య(బెంగాలీ)

50. రెటీనా, హెర్నియా, సిజేరియన్, ప్లాస్టిక్ సర్జరీ వంటి వాటి గురించి తెలియజేసిన గ్రంథం?

జ. సుస్రుత సంహిత

51. మూత్ర కోశ వ్యాధులు, చర్మవ్యాధుల గురించి వివరించిన శాస్త్రం?

జ. చరకసంహిత

52. సూర్యుని సంవత్సర కాలపరిమితి 12 ఊచల చక్రంగా ఏ వేదంలో వివరించారు?

జ. రుగ్వేదం

53. ఏ వేదంలో 5 సంవత్సరాలకోసారి వచ్చే 13వ నెల గురించి వివరించారు?

జ. అధర్వణవేదం

54. చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి ఏ వేదంలో వివరించారు?

జ. యజుర్వేదం

55. లోహ, రసాయన శాస్త్రాల్లో ఉద్ధండుడైన భారతీయ శాస్త్రవేత్త?

జ. నాగార్జునుడు

56. నాగార్జుని గ్రంథం రసరత్నాకరలో వేటి గురించి వివరించాడు?

జ. డిస్టిలేషన్, ఎక్స్‌ట్రాక్షన్, సబ్లిమేషన్

57. రెడ్, బ్లాక్‌సల్ఫైడ్ ఆఫ్ మెర్క్యూరీల గురించి వివరించిన గ్రంథం?

జ. రసరత్నాకర

58. మొదటిసారిగా విజ్ఞానశాస్త్ర బోధన ఎక్కడ జరిగింది?

జ. కలకత్తా(1780 సంవత్సరంలో)

59. భారతదేశంలో నూతన విద్యా విధాన పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?

జ. సర్‌చార్లెస్ గ్రాంట్

60. భారతీయ విద్యా విధానంలో ఓ మైలురాయిగా, భారత ప్రభుత్వం అధికారికంగా ఏ చట్టం ప్రకారం విద్యా బాధ్యతను చేపట్టింది?

జ. 1813 చార్టర్ చట్టం

61. ఆంగ్ల భాషను బోధనా మాధ్యమంగా అమలు చేసినవారు?

జ. 1835లో లార్డ్ మెకాలె

62. ప్రస్తుత విద్యకు పునాది వేసింది?

జ. 1854లో వుడ్ నివేదిక

63. 1857లో కలకత్తా, ముంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాల స్థాపనకు తోడ్పడింది?

జ. ఉడ్స్ నివేదిక(1854)

64. పాఠశాలల్లో అకడమిక్, సాంకేతిక పాఠశాలలు ఉండాలని ప్రస్తావించింది?

జ. సార్జంట్ నివేదిక(1944)

65. భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి కమిషన్?

జ. 1948లో యూనివర్సిటీ విద్యా కమిషన్

66. విశ్వవిద్యాలయాల్లో శాస్త్ర విద్యను ప్రోత్సహించడానికి సెకండరీ పాఠశాల స్థాయి నుంచే సామన్య శాస్త్రంగా బోధించాలని సూచించిన కమిషన్?

జ. యూనివర్సిటీ విద్యా కమిషన్

67. యూనివర్సిటీ విద్యా కమిషన్ 1948లో ఎవరి అధ్యక్షతన ఏర్పడింది?

జ. సర్వేపల్లి రాధాకృష్ణన్

68. సెకండరీ విద్యా కమిషన్ ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?

జ. 1953లో లక్ష్మణ స్వామి మొదలియార్

69. మాధ్యమిక, సెకండరీ పాఠశాలల్లో సామాన్యశాస్త్రం, గణితం తప్పనిసరి మూల అంశాలుగా ఉండాలని సూచించింది?

జ. సెకండరీ విద్యా కమిషన్

70. పాఠశాల స్థాయిలో విజ్ఞాన శాస్త్రం ఓ తప్పనిసరి పాఠ్యాంశంగా ఏ కమిషన్ సూచన ఆధారంగా రూపొందించారు?

జ. సెకండరీ విద్యా కమిషన్

71. సెకండరీ స్థాయిలో సామాన్య శాస్త్రాన్ని ఓ మూల అంశంగాను, సిలబస్, పాఠ్యపుస్తకాలు, పరీక్షా విధానంపై సూచనలు చేసిన సమావేశం?

జ. 1956లో తారాదేవి వద్ద జరిగిన ఆల్ ఇండియా సెమినార్ ఆన్ టీచింగ్ సైన్స్

72. విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి శాస్త్రజ్ఞులతోపాటు రాజకీయ వేత్తలు కృషిచేయాలనే ఉద్దేశంతో ఇండియన్ పార్లమెంటరీ అండ్ సైంటిఫిక్ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ. 1961 ఆగస్టు

73. పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలు, పరికరాలు, ఉపకరణాల ఆవశ్యకత, సమస్యలపై తగిన సూచనలు చేసింది?

జ. ఇండియన్ పార్లమెంటరీ అండ్ సైంటిఫిక్ కమిటీ

74. NCERTని ఎప్పుడు ప్రారంభించారు?

జ. 1961లో

75. పాఠశాలలో విజ్ఞాన శాస్త్రాన్ని ఓ ప్రత్యేక అంశంగా బోధించాలని దీని ప్రయోగాలను అన్వయించడం, కృత్యాలను రూపొందించడం ద్వారా విజ్ఞాన శాస్త్ర అభిరుచి, సామర్థ్యం వైఖరులను అభివృద్ధి పరచాలని సూచించింది?

జ. యునెస్కో ప్లానింగ్ కమిషన్ నిపుణులు

76. విజ్ఞానశాస్త్ర విద్య ప్రాముఖ్యాన్ని ప్రాథమిక స్థాయినుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు గుర్తించి పాఠ్యప్రణాళికా అభివృద్ధికి ఎవరు సూచనలు చేశారు?

జ. కొఠారి కమిషన్/ విద్యా కమిషన్(1964–66)

77. 1973లో 10 + 2 విధానంపై పాఠ్యప్రణాళికను, ఓ నిపుణుల సంఘాన్ని ఎవరు ఏర్పరిచారు?

జ. విద్యా సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖ

78. నూతన పాఠ్యప్రణాళికను సమీక్షించి జాతీయ అవసరాలు, విద్యా లక్ష్యాల దృష్ట్యా పాఠ్య ప్రణాళికను వ్యవస్థీకరించిన కమిటీ?

జ. ఈశ్వరీబాయి పటేల్ కమిటీ(1977)

SAKSHI

79. సరైన లక్ష్యాలను, ఎన్నుకోవడానికి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర లక్ష్యాలను, ఉద్దేశాలను ఏర్పరుచుకోవాలని సూచించింది?
జ. జాతీయ విద్యా విధానం(1986)

80. బోధనాభ్యసన ప్రక్రియలో కృత్యాల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్న కమిషన్?
జ. జాతీయ విద్యా విధానం(1986)

81. విజ్ఞాన శాస్త్రం మొదటి పది సంవత్సరాలు పాఠశాల విద్యలో మూలాంశంగా ఉండాలని సూచించింది?
జ. జాతీయ విద్యా విధానం

82. NCERT కరికులమ్ ఫర్ టెన్ ఇయర్ స్కూల్ ఎ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రచురించింది?
జ. విద్యా, సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖ నిపుణుల సంఘం

83. ఏ సంవత్సరంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని NCERT నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను తయారు చేశారు?
జ. 2000 సంవత్సరంలో

84. NCERT National Curriculum frame work for school Education ఏ అంశాలను ప్రోత్సహిస్తుంది?
జ. జాతీయ తత్వం, శాస్త్రీయ ప్రవృత్తి, నిరంతర సమగ్ర మూల్యాంకనం

85. Dropouts, మార్కులు లేని పరీక్షా విధానంతో ప్రావీణ్యతతో కూడిన అభ్యాసం, గ్రేడింగ్ సిస్టమ్‌లు ఎవరి సూచనల మేరకు ప్రవేశపెట్టారు?
జ. NCERT National Curriculum frame work for school Education

86. ఉపాధ్యాయ శిక్షణ సంస్థలను Network ద్వారా అనుసంధానం చేయాలని సూచించింది?
జ. NCERT National Curriculum frame work for school Education

87. ఆధునిక విజ్ఞాన శాస్త్ర పితామహుడెవరు?
జ. గెలీలియో గెలీలీ

88. భౌతిక శాస్త్ర పితామహునిగా ఎవరిని పిలుస్తారు?
జ. న్యూటన్

89. ఫోటో ఎలక్ట్రాన్‌లు, బ్రౌనియన్ చలనం, సాపేక్ష సిద్ధాంతాలను కనుగొన్న శాస్త్రవేత్త?
జ. ఐన్‌స్టీన్

SAKSHI

90. ఎవరి తత్వ శాస్త్రం ఐరోపాలోని విశ్వవిద్యాలయాల్లోకి వ్యాపించి తర్కం, గణితంల అధ్యయనానికి దోహదం చేసింది?

జ. అరిస్టాటిల్

91. అరిస్టాటిల్ ఏయే శాస్త్రాల్లో ప్రతిభ ప్రదర్శించారు?

జ. గణితం, ఖగోళం, జీవశాస్త్రాలు

92. ఆర్యభట్ట ఏ శతాబ్దానికి చెందినవాడు?

జ. 5వ శతాబ్దం

93. ఆర్యభట్టీయం అనే గ్రంథ రచయిత?

జ. ఆర్యభట్ట

94. ఆర్యభట్టీయంలోని భాగాలు?

జ. 4. అవి 1) గీతికాపాదం 2) గణిత పాదం 3) గోళపాదం 4) కాల పాదం

95. ఏ గ్రంథంలో గ్రహమండల నమూనాకు దీర్ఘవృత్తాకార కక్ష్యలను సూచించారు?

జ. ఆర్యభట్టీయం

96. ఆర్యభట్ట సమీకరణాలను ఏ పద్ధతి ద్వారా సాధించారు?

జ. పల్వరైజర్ పద్ధతి

97. పంచాంగకర్తలకు ఓ ప్రముఖమైన గ్రంథం?

జ. ఆర్యభట్టీయం

98. ఆర్యభట్ట శిష్యుల్లో ముఖ్యుడు?

జ. లతాదేవ

## భాస్కరాచార్యుడు

99. భాస్కరాచార్యుడి జన్మస్థలం?

జ. బిజ్జదబిడ(క్రీ.శ. 1114)

100. భాస్కరాచార్యుని గ్రంథాలు?

జ. సిద్ధాంత శిరోమణి, కరణ కుతూహల

101. పర్షియన్ భాషలోకి రెండు సార్లు అనువదించిన గ్రంథం?

జ. సిద్ధాంత శిరోమణి

102. సిద్ధాంత శిరోమణి గ్రంథంలో అంకగణితం గురించి తెలిపే అధ్యాయం?

జ. లీలావతి

103. పంచాంగాలను తయారుచేయడానికి నేటికీ ఉపయోగిస్తున్న భాస్కరాచార్యుని గ్రంథం?

జ. కరణ కుతూహలం

104. ఏదైనా అంకెగాని, సంఖ్యను గాని శూన్యంతో భాగిస్తే ఫలితం అనంతంగా ఉంటుందని మొదటిసారిగా చెప్పిన వారు?

జ. భాస్కరాచార్యుడు

105. చక్రవాళ పద్ధతిని గణితంలో రూపొందించినవారు?

జ. భాస్కరాచార్యుడు

106. భాస్కరాచార్యుడు గ్రహాల గ్రహస్థితిని ఏ పద్ధతిద్వారా గణించాడు?

జ. తాత్కాలిక గతి

107. అక్షర సంకేతాలతో బీజగణిత సమీకరణాల ప్రథమరూపం ఆవిష్కరించినవారు?

జ. భాస్కరాచార్యుడు

## C.V. రామన్

108. C.V. రామన్ కాంతిశాస్త్రంలో చేసిన కృషికి ఏ సొసైటీకి సభ్యునిగా ఎంపికయ్యారు?

జ. 1924లో రాయల్ సొసైటీ

109. రామన్ ఎఫెక్ట్ అంటే?

జ. పారదర్శకంగా ఉన్న పదార్థాల గుండా కాంతి ప్రసరిస్తే దాని స్వభావాన్ని మార్చుకోవడం

110. C.V. రామన్‌కు నైట్‌హుడ్‌ను ఎవరు సత్కరించారు?

జ. బ్రిటిష్ ప్రభుత్వం 1929లో

111. C.V. రామన్‌కు ఏ సంవత్సరంలో నోబెల్ బహుమతి లభించింది?

జ. 1930 సంవత్సరంలో

SAKSHI

# నికోలస్ కోపర్నికస్

112. కోపర్నికస్ అసలు పేరు?

జ. కోపరినిగ్(పోలెండ్)

113. కోపర్నికస్ క్రాకౌ విశ్వవిద్యాలయంలో ఖగోళ అధ్యయనం చేసి డాక్టర్స్ కాప్‌ను ఎవరి దగ్గర ఉండి పొందారు?

జ. ఆల్బర్ట్ బ్రుడ్జెవిస్కి

114. సూర్యకేంద్రక సిద్ధాంతంను ప్రతిపాదించింది?

జ. కోపర్నికస్

115. కోపర్నికస్ తన సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ఏ గ్రంథంలో విపులీకరించాడు?

జ. ఆన్ ద రెవల్యూషన్ ఆఫ్ ద సెలెస్టియల్ స్ఫియర్స్ (నభోగోళాల పరిభ్రమణాలు)

116. కోపర్నికస్ సిద్ధాంతంను సంక్షిప్తం చేసి 1540 సంవత్సరంలో ఎవరు ప్రచురించారు?

జ. రెటికస్

117. అల్లెన్ స్టయిన్ కాసిల్‌కు గవర్నర్‌గా కోపర్నికస్ ఎప్పుడు పనిచేశారు?

జ. 1520లో

118. కోపర్నికస్ రచించిన పుస్తకాలు?

జ. కోపర్నికస్ కొమ్మెంటరాయిలస్(బ్రీఫ్ కామెంటరీ) ఎట్రియటైస్ ఆన్ కరెన్సీ

# ఐన్‌స్టీన్

119. ఆల్బర్ట్ హెర్మన్ ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సిద్ధాంతం?

జ. రెలిటివిటీ(1905లో)

120. పరమాణు బాంబుల తయారీకి ఉపకరించిన ఐన్‌స్టీన్ సిద్ధాంతం?

జ. రెలిటివిటీ

121. $E = MC^2$ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్‌ను వివరించినవారు?

జ. ఐన్‌స్టీన్

122. రెలిటివిటీ సిద్ధాంతాన్ని ఆంగ్లభాషకు తర్జుమా చేసిన భారతీయుడు?

జ. సత్యేంద్రనాథ్ బోస్

123. ఐన్‌స్టీన్‌కు నోబెల్ బహుమతి ఏ సిద్ధాంతనకు వచ్చింది?

జ. రెలిటివిటి

124. C.V. రామన్‌కు 1928లో మటీముచ్చీ పతకం ఎవరు బహూకరించారు?

జ. ఇటాలియన్ సొసైటీ ఆఫ్ సైన్స్

125. C.V. రామన్‌కు భారతరత్నను ఏ సంవత్సరంలో ఇచ్చారు?

జ. 1954

126. భౌతిక శాస్త్ర పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?

జ. సర్ ఐజాక్ న్యూటన్

127. కలనగణితానికి పునాదులు వేసింది?

జ. న్యూటన్

128. కాంతి VIBGYOR అనే రంగుల మిశ్రమమని ఎవరు నిరూపించారు?

జ. న్యూటన్

129. న్యూటన్ నైట్‌హుడ్ అనే బిరుదును పొందిన సంవత్సరం?

జ. 1705

130. న్యూటన్ రచనలు?

జ. • ప్రిన్సిపియా మేథమేటికా • On Motion

• New Theory about Light and colours

131. DRDOను ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ. 1958లో

132. DRDL అనేది ఎక్కడ ఉంది?

జ. కాంచన్‌బాగ్(హైదరాబాద్)

133. ఏపీజే అబ్దుల్ కలాం నాయకత్వం వహించింది?

జ. DRDL

134. Atomic Energy Comissionను ఎప్పుడు స్థాపించారు?

జ. 1948, ఆగస్టు 10

135. అణుశక్తి కమిషన్ ఎవరి నియంత్రణలో నడుస్తుంది?

జ. ప్రధానమంత్రి

SAKSHI

136. AEET పూర్తి పేరు?

జ. Atomic Energy Establishment Trombay

137. AEETను ఏ విధంగా మార్పు చేశారు?

జ. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(BARC)

138. భారతదేశ ప్రభుత్వం స్పేస్ కమిషన్‌ను, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్‌ను ఎప్పుడు నెలకొల్పింది?

జ. 1962 సంవత్సరంలో

139. అంతరిక్ష పరిశోదనలకు అంతరిక్ష కేంద్రాన్ని ఎక్కడ నిర్మించారు?

జ. తిరువనంతపురం(కేరళ)

140. PSLV II రాకెట్ ద్వారా చంద్రయాన్– I ను ఇస్రో ఎప్పుడు ప్రయోగించింది?

జ. 2008 అక్టోబర్ 22

141. వాతావరణంలో వచ్చే మార్పులు, గ్రీన్‌హౌస్ వాయువుల శాతం, వంటి అంశాల అధ్యయనం కోసం ఇస్రో దేన్ని ప్రయోగించింది?

జ. Indian Satellite for Aerosoil and Gases

SAKSHI